GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 18-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# థర్డ్ పార్టీ ద్వారా నిర్వహణ విద్యార్థుల సంఖ్యపై తేలనున్న వాస్తవాలు

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 2,800 పాఠశాలలు

## 250 మంది డీఈడీ, బీఈడీ విద్యార్థుల ద్వారా సర్వే

నల్లగొండ, (క్రైమ్ మిర్రర్): ఏకీకృత జిల్లా పాఠశాలల విద్యా సమాచారం (యూడైస)లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నమోదు చేసిన వివరాలపై నేటి నుంచి థర్డ్ పార్టీ సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు విద్యా సంవత్సరంలో యూడైస్ నమోదు పూర్తయ్యాక కేవ లం 5శాతం పాఠశాలల్లో క్లస్టర్ రిసో ర్స్ పర్సన్స్ (సీఆర్పీ) మాత్రమే తనిఖీ లు చేసేవారు. కానీ యూడైసలో నమో దు చేస్తున్న విద్యార్థుల సంఖ్య, పాఠశాలలో వసతుల వివరాలపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యం లో వాస్తవాలపై ప్రభుత్వం దృష్టిని సారించింది. దీంతో ఈనెల 15నుంచి 21వ తేదీ వరకు పాఠశాలల వారీగా డీఈడీ, బీఈడీ విద్యార్థులు యూడైస్ వివరాల ఆధారంగా సర్వే నిర్వహించనున్నారు. ఈ మేరకు సర్వేలో పాల్గొనే విద్యార్థులకు అవగాహన, శిక్షణ తరగతులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని సుమారు 2,800 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సర్వే సాగనుంది. అయితే విద్యాశాఖలో థర్డ్ పార్టీ సర్వే ఇదే ప్రథమం కావడం గమనార్హం. యూడైస్ నమోదు వివరాల ఆధారంగానే పాఠశాలలకు ప్రభుత్వం గ్రాం ట్స్ మంజూరు చేస్తుంది. వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తుంది. దీంతో పాఠశాల విద్యలో యూడైస్ అత్యంత

మిగతా 2లో

# భూ భారతితో భూముల హక్కులు భద్రం

- భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- షాద్ నగర్ లో భూభారతి 2025 చట్టంపై భారీ అవగాహన సదస్సు
- షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో సదస్సు
- సదస్సుకు హాజరైన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు, నాయకులు, మీడియా ప్రతినిధులు




**రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల మేలు కోసం భూ సమస్యల సత్వర పరిష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో స్థానిక ఆర్డిఓ ఎన్ఆర్ సరిత ఆధ్వర్యంలో జరిగిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సుకు కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గం లోని ఆయా మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, సబ్ రిజిస్టర్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు నాయకులు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అవగాహన సదస్సును ఉద్దేశించి కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్

మిగతా 2లో

# పెండ్లికి నిరాకరించిన ప్రియుడు..యువతి ఆత్మహత్య

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 17: పెళ్లికి నిరాకరించడంతో ప్రియుడు నివాసం ఉండే ఇంటిపై నుంచి దూకడంతో ప్రియురాలికి తీవ్ర గాయాలు కాగా హాస్పిటల్ కు తరలిస్తుండగా మృతి చెందిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం%ౌ% అసోం రాష్ట్రం, కోచర్ జిల్లా, బస్కంది గ్రామానికి చెందిన సుల్తానా బేగం(26) నగరానికి వలస వచ్చి సిద్ధిఖీనగర్‌లో నివాసం ఉంటుంది. గచ్చిబౌలిలోని అంతేరా హెూ టల్లో వెయిటర్ గా పని చేస్తోంది. వెస్ట్ బెంగాల్ , నిదియా జిల్లా, ఉత్తర్బరా అం దులా గ్రామానికి చెందిన షైదులా షేక్ గచ్చిబౌలిలోని నావాబ్ హెూటల్లో మేనేజర్ గా పని చేస్తున్నాడు. దీంతో పాటు పార్ట్ టైమ్ జాబ్ గా పెస్ట్ కంట్రోల్ పనులు చేస్తున్నాడు. సుల్తానా, షైదుల్లా షేక్ల లు మూడేళ్లు ప్రేమించుకుంటున్నారు. సుల్తానా తల్లిదండ్రులు సుల్తానాకు పెళ్లి చేసేందుకు సంబంధాలు చూస్తున్నారు. దీంతో సుల్తానా పెళ్లి చేసుకోవాలని షైదుల్లాపై ఒత్తిడి పెంచింది. బుధవారం సాయత్రం పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. వివిధ రకాల కారణాలు చెప్పి పెళ్లికి నిరాకరించిన ప్రియుడు ఆమె ఫోన్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాడు. దీంతో సుల్తానా మరో యువతికి ఫోన్ చేసి తన ప్రియుడు ఇంటికి వెళ్లి భవనం పై నుంచి దూకి చనిపోతానని చెప్పింది. ఆ విషయాన్ని సదరు యువకుడికి చెప్పినా పెద్దగా పట్టించుకోలేదు. తీవ్ర మనస్తాపానికి గురైన ప్రియురాలు సుల్తానా గురువారం షైదుల్లా షేర్ నివాసం ఉండే భవనంపైకి ఎక్కి ఆరో అంతస్తు నుంచి దూకడంతో పార్క్ చేసి ఉన్న బ్రీజా కారుపై పడింది. కారు ధ్వంసం కావడంతో పాటు ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.

# భూ భారతితో భూముల హక్కులు భద్రం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటెషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. భూభారతి కీలక అంశాలలో భాగంగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటిషన్ కొనుగోలు దానం తనక బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టేదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరియు మ్యూటిషన్ ఒకేరోజు జరిగిపోతుందని తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ మరియు మెడిటేషన్ ప్రక్రియ గురించి పలు విషయాలను వివరించారు. వలసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డులు మ్యూటిషన్ చేస్తారని నిర్ణీత వ్యవధిలో తహసిల్దార్ మ్యూటిషన్ చేయకపోతే డీమ్డ్ మ్యూటిషన్ గా పరిగణించబడుతుందని తెలిపారు. పాత పాస్ పుస్తకం ఉంటే అందులో నమోదు చేయడం లేదా కొత్త పాస్ పుస్తకం జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే సివిల్ లేదా రెవిన్యూ కోర్టు తీర్పు లోక్ అదాలత్ అవార్డు అసైన్మెంట్ పట్టా 38 సర్టిఫికెట్ 13 బి సర్టిఫికెట్ ఓఆర్సి సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే ఆర్డీఓకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో యూడైస్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

కీలకం. పాఠశాల వివరాలతో పాటు విద్యార్థి సమగ్ర వివరాలు కూడా యూడైస్‌లో నమోదు చేస్తారు. ఈ మేరకు 2024-25 విద్యాసంవత్సరంలో నమోదైన వివరాలపై థర్డ్ పార్టీ సర్వే జరగనుంది. ఆయా పాఠశాలల్లో తరగతుల వారీగా చదువుతున్న విద్యార్థులు, ఆధార్ అనుసంధానం, తరగతి గదులు, మూత్రశాలలు, తాగు నీరు, పాఠశా ల భవనం, క్రీడా స్థలం, ఫర్నిచర్, ల్యాబ్, విద్యార్థుల యూనిఫాం, పాఠ్యపుస్తకాల సరఫరా, ప్రస్తు త విద్యాసంవత్సరంలో నూతన ప్రవేశాలు, డ్రాపౌ ట్స్, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, ఖాళీలు తదితర సమగ్ర వివరాలను యూడైసతో సరిపోల్చుతారు. పాఠశాల, తరగతుల వారీగా కావాల్సి న సదుపాయాలు, అవసరాలను గుర్తించనున్నారు. అలాగే యూడైస్‌లో నమోదు చేసిన వివరాల తప్పొప్పులను సర్వే సభ్యులు ధ్రువీకరించనున్నా రు.దీంతో విద్యాశాఖలో ఈథర్డ్‌పార్టీ సర్వే అత్యంత కీలకమైనదని అధికారులు పేర్కొంటున్నారు.ఒక్కొక్కరు పది పాఠశాలలు...

# మానవత్వం చాటుకున్న ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**అబ్దుల్లాపూర్ మెట్టు (క్రైమ్ మిర్రర్):** పోలీసులంటే నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించడమే కాదని సందర్భాన్ని బట్టి తాము కూడా సాటి మనిషి పట్ల మానవత్వం చాటుకుంటామని చాటి చెబుతున్నారు ఆ ఇన్స్పెక్టర్. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం డిసెంబర్ 13న మహేశ్వరం మండలం మన్నాన్ పల్లి గ్రామానికి చెందిన బైరమోని శేఖర్, లక్ష్మమ్మ దంపతులకు శంషాబాద్ మండలం గొల్లపల్లి దగ్గర జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల ఇద్దరి కాళ్లు విరిగిపోవడం జరిగింది.దీంతో వారి కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారింది. దీంతో వారి కుమారుడు శివ (10) మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి షాపు వద్దకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో తమ తల్లిదండ్రుల రెండు కాళ్లు విరిగిపోయాయని దయతో తనకు ఏదైనా పని ఇప్పిస్తే చేస్తానని షాపు యజమానులను ప్రాధేయపడ్డారు. దీంతో ఒక షాపు యజమాని మహేశ్వరం పోలీసులు చెబితే పనిలో పెట్టుకుంటామని చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. తమ పరిస్థితిని మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్ దృష్టికి తీసుకువెళ్లగా మానవతా దృక్పథంతో ఆలోచించి ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబాన్ని తమ వంతు ఉడతా భక్తిగా ఏదైనా సాయం చేయాలని ఉద్దేశంతో మన్నాన్పల్లి లోని వారి నివాసానికి వెళ్లి బియ్యం, కిరాణం సరుకులు, పదివేల రూపాయల నగదును వారికి అందజేశారు. చదువుకుని భావి భారత పౌరులుగా ఎదగాల్సిన పిల్లలు షాపుల్లో కూలీ పని తప్పని, వారి పిల్లలు చదువుకోవడానికి తన వంతుగా సహకారం అందిస్తానని, గ్రామ పెద్దలతో మాట్లాడి రెండు కాళ్లు కోల్పోయిన ఆ దంపతులకు ఆర్థికంగా చేయూత అందించాలని గ్రామ పెద్దలకు విజ్ఞప్తి చేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి తమ వంతు సాయం అందించిన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ను మహేశ్వరం ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో బి.దత్తు నాయక్, నేనావత్ రాజు నాయక్, డి శివకుమార్, నరసింహ యాదవ్, మర్యాద రాఘవేందర్ రెడ్డి, రవి నాయక్ పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయం: ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాటుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చలో వరంగల్ పేరుతో పార్టీ నిర్వహిస్తున్న 25వ రజోత్సవ వేడుకల కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత క్యాడర్ సత్తా అని తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వారి సంఖ్యలో బయలుదేరి వెళ్లాలి. పార్టీకి వెన్నెముకైనా కార్యకర్తలు రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు మయంగా చేసిందని, 16 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలు చూశారని, భవిష్యత్తు అంతా మనదేనని అన్నారు. అంతకముందు తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ తొలి 3డీ ప్రింటెడ్ సైనిక నిర్మాణం ఏర్పాటు



**హైదరాబాద్, హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పూర్తి స్వదేశీ సాంకేతికతతో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా లేహ్‌లో సముద్ర మట్టానికి 11 వేల అడుగుల ఎత్తులో దేశ తొలి 3డీ ప్రింటెడ్ రక్షణాత్మక సైనిక నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు. ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కేవీఎల్ సుబ్రమణ్యం మార్గదర్శనంలో సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ బృందాలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ప్రత్యేక 3డీ ప్రింటింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశాయని సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సీఈఓ ధ్రువ్ గాంధీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత సైన్యం తరపున ప్రాజెక్ట్ ప్రబల్‌లో భాగంగా ఐఐటీ పీహెచ్‌డీ విద్యార్థి అరుణ్ కృష్ణన్ ఇందుకు సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అత్యంత ఎత్తైన ప్రదేశాలు, తక్కువ ఆక్సిజన్ ఉన్న ప్రాంతాల్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 3డీ నిర్మాణంగా ఇది గుర్తింపు పొందిందన్నారు. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ ఎండీ హరికృష్ణ జీడిపల్లి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ మేక్-ఇన్-ఇండియా సంకల్పాన్ని కలగలిపి భవిష్యత్ సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుందన్నారు. ప్రపంచంలోనే తొలి 3డీ ముద్రిత వంతెనను, మొదటి 3డీ ముద్రిత ప్రార్థనా మందిరాన్ని నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు.

# గరీబోళ్ల ఇండ్లల్లో చెత్త కుప్పలు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని లెంకలపల్లి గ్రామపంచాయతీ నందు, గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో, ఇండ్లల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతుందని సమాచారం..!? గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గత పది రోజుల నుండి గ్రామంలో ట్రాక్టర్ రాకపోవడంతో, పలుచోట్ల చెత్త పేరుకుపోయిందని, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామపంచాయతీ వర్కర్ లు కూడా గ్రామంలోని పరిసర ప్రాంతాలను శుభ్రం చెయ్యటం లేదని..!?అందువల్ల గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తతో నిండిపోయిందని గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు.. ఈ చెత్త కారణంగా ఈగలు, దోమలతో ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉందని, ఎందుకు గ్రామాన్ని శుభ్రంగా ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. ఎక్కడ పడితే అక్కడ పేరుకుపోయిన చెత్తతో గ్రామం దుర్గంధం వెదజల్లుతుందని అధికారులపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.. గతంలో కూడా ఇలాంటి సమస్యే ఏర్పడిందని ప్రజలు అంటున్నారు.. అధికారుల సమస్య ఏదైనప్పటికి గ్రామంలో స్తంభించిపోయిన పరిశుభ్రత కార్యక్రమాలను వెంటనే పునరుద్దించాలని, ఇంటింటికి చెత్త ట్రాక్టర్లను పంపి గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి, తక్షణమే పరిశుభ్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

# బీసీ చైతన్య సభ కరపత్రం విడుదల

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తిద:** నాగర్ కర్నూల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించబోయే బీసీ చైతన్య సభ కరపత్రం ను కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం ఆవిష్కరించారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ నాయకులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాలు, విద్యా వంతులు, రాజకీయ నాయకులు తదితరులు కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. సభకు ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ప్రో.మురళి మనోహర్ లు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. 42% రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలలో వెంటనే అమలు చేయాలని, బీసీలకు బడ్జెట్లో తగిన వాటా ఇవ్వాలని, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు ఇవ్వాలని డిమాండ్ లపై చర్చించనున్నట్లు చెప్పారు..ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్, జెఏసీ కన్వీనర్ సదానందం, ముఖ్య సలహాదారులు దుర్గాప్రసాద్, రవి గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన మణి కంఠ, భవన కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రామ్ సాగర్, రమేష్ బాబు, బాబి దేవ్, శ్రీధర్, బీమేష్, శ్రీనివాస్, రాజు సగర, రాజు యాదవ్, మాకం రమేష్, కర్నె జంగయ్య, మన్న పాండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# వట్టిపల్లిలో విస్తృతంగా బడిబాట కార్యక్రమం.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి పాఠశాల అధ్యాపక బృందం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా, వట్టిపల్లి గ్రామపంచాయతీలో గడపగడపకు తిరుగుతూ, ప్రభుత్వ పాఠశాల గొప్పతనం, పాఠశాలలో జరుగుతు న్న ఇంగ్లీష్ మీడియం బోధన, చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రస్ లు, పౌష్టిక ఆహారం, మధ్యాహ్న భోజనంగా, వారానికి మూడుసార్లు గుడ్లు అందిస్తున్నామని ప్రజలకు తెలియజేసారు.. పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలకు వారి పిల్లలను పంపిస్తే భట్టీ విధానమైన విద్యను అందిస్తున్నారని, తద్వారా నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారని, తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోతున్నారని, గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.. మన గ్రామంలోని మన ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత మనదేనని, పాఠశాలలో అధ్యాపక బృందం సరిపడా ఉన్నారని, పిల్లల బంగారు భవిష్యత్తుకై ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. గురువారం 20 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించే విధంగా నమోదు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఎస్. నాగయ్య, డి. మంజులత, డి. బాలాజీ నాయక్, కె. లక్పతి, అర్. పల్లవి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# బీఆర్ఎస్ నేత కొంపల్లి జగదీష్ నేత కు హరీష్ రావు సూచనలతో ప్రోత్సాహం

**మైలర్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ పటిష్ఠతపై దృష్టి**

**బీఆర్ఎస్ పునరుద్ధరణకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలి %-% నేతల సంకల్పం**

**మైలర్ దేవ్ పల్లి బలోపేతానికి మార్గదర్శకత్వం అందించిన హరీష్ రావు**



**గండిపేట్:(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత కొంపల్లి జగదీష్ నేత, గురువారం నాడు నానక్ రామ్ గూడలో మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావును శాలువాతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఆదర్శంగా నిలవాలని, ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేయాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మైలర్ దేవ్ పల్లి వంటి కీలక డివిజన్లలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జగదీష్ నేత మాట్లాడుతూ హరీష్ రావు నుంచి మార్గదర్శనం పొందడం గర్వకారణమని తెలిపారు. పార్టీ పునరుద్ధరణ కోసం ప్రతి కార్యకర్త సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం కోసం తమ ప్రయత్నం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటేష్, సంతోష్ శెట్టి, కృష్ణ ముదిరాజ్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# పోషకాహార లోపాలపై అవగాహన కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కిషోర్ బాలికలు గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు పోషకాహార లోపం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ అలివేలు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోర బాలికలు గర్భిణులు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు తీసుకోవడం వల్ల జరిగే ప్రయోజనాల గురించి వివరించారు ఆకుకూరలు పాలు గుడ్లు తరుచు తీసుకోవడం మంచిదని అన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని ఆడపిల్లల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలమని లావణ్య జంగయ్య అంగన్వాడీ టీచర్ సుజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన

**జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకి రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జానకిరెడ్డి గురువారం గుమ్మడిదల మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యాలయంలో నిర్వహణలో ఉన్న అధికార పత్రాలు, హాజరు నమోదు పుస్తకాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పురోగతి వంటి అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఎంపీడీఓ ఉమాదేవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతీ రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు, గుండాల మండలం కేంద్రంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు శిబిరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 240 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు,కృష్ణ ,నరేష్,శేఖర్ సోమశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అటకెక్కిన కలెక్టర్ ఆదేశాలు...?

- రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- ప్రభుత్వ ఆదాయానికి గండి



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్:** సహజ వనరులు అయినటువంటి మేట వేసిన ఇసుక, సన్నటి ఎర్ర ఇసుక దుబ్బ, మట్టి, మొరం అక్రమార్కులకు వరంగా మారాయి. జిల్లా లోని గుట్ట, కొండ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న భూముల నుండి, ఫారెస్ట్, ప్రభుత్వం, పట్టా భూముల నుండి సహజ వనరులను ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ప్రొక్లెయినర్లు, %జీజదీ% లతో త్రవ్వకాలు చేపడుతూ టిప్పర్లు, ట్రాక్టర్లతో అక్రమార్కులు అక్రమంగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మరో వైపు జిల్లా లోని సామాన్య ప్రజలకు సొంత అవసరాల కోసం అవసరమైన మట్టి , మొరం తీసుకునేందుకు తహసీల్దార్ లు అనుమతి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఫిబ్రవరి 10 న జిల్లాలోని తహసీల్దార్ లకు ఆదేశాల జారీ చేశారు. ఒక ట్రాక్టర్ కు 200 రూపాయలు, టిప్పర్ కు 800 రూపాయల రుసుము తహసిల్దార్ లకు చెల్లించి అనుమతి పొందాలని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, ఆదివారం, సెలవు దినాలలో మట్టి తరలింపుకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆదేశాలు జిల్లా జారీ అయ్యాయి. అయినప్పటికీ, అక్రమార్కుల అక్రమ మేట వేసిన ఇసుక, సన్నటి ఎర్ర ఇసుక దుబ్బ, మట్టి, మొరం దందా మాత్రం ఆగడం లేదు. నక్సలిజం, టెర్రరిజాన్ని సంబంధిత శాఖలు అరికడుతున్నాయి, కాని అక్రమ మట్టి దందా నిర్వహించే అక్రమార్కులను మాత్రం సంబంధిత శాఖలు అరికట్టడంలేదన్న విమర్శలు ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాలు అమలు చేయడంలో సంబంధిత శాఖల అధికారులు విఫలం అవుతున్నారు. ఈ అక్రమ మట్టి మాఫియా నక్సలిజం, టెర్రరిజాన్ని మించిపోయిందా అనే పలు అనుమానాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వానికి ఎటువంటి సీనరేజ్ ఛార్జీలు చెల్లించకుండా, ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతూ, అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ మట్టి దందా వ్యాపారం జిల్లాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా, జోరుగా కొనసాగుతుంది. శనివారం, ఆదివారం లతో పాటు ప్రభుత్వ సెలవు దినాలలో పగలు మరియు రాత్రి 10 గంటల తర్వాత అక్రమార్కులు ఈ అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖలు స్పందించడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి. ప్రభుత్వం లోని బాధ్యతాయుతమైన ఓ కీలక శాఖ మాత్రం తమ శాఖ కు సంబంధించింది కాదని చేతులు దులిపి వేసుకుంటున్నారు. కనీసం ఎవరైనా పౌరులు మౌఖికంగా గాని, ఫోన్ లో గాని సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖల అధికారులు మాత్రం తమ శాఖ అధికారులు తమ శాఖలో తగినంత స్టాఫ్ లేదని, ఒక ఫీల్డ్ వద్దకు వెళ్లినా తమకు సెక్యూరిటి లేదని, రక్షణ లేదని పలువురు మండల స్థాయి అధికారులు చెప్పడం గమనార్హం. సంబంధిత శాఖల అధికారులు ఇన్ టైంలో స్పందించక పోవడం వలనే, అక్రమార్కుల మట్టి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి. సంబంధిత శాఖల అధికారులు ఇన్ టైంలో స్పందించక పోవడం వలనే, అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు, అధికారులు కూడా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో పరోక్షంగా కారణం అవుతున్నారు. అక్రమ మట్టి తరలింపుపై సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇవ్వడానికై ఫోన్ చేస్తే, స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. పౌరులు చేసిన ఫోన్ కు అధికారుల. స్పందన లేకపోవడంతో, అక్రమార్కులతో సంబంధిత శాఖల అధికారులు కుమ్మక్కయ్యారేమోనన్న పలు అనుమానాలు కూడా లేకపోలేదు. ఒక వేళ పౌరులు సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇస్తే వెంటనే స్పందించి, చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్లసింగారంలో గురువారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మద్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ 5 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలలో చేరిన విద్యార్థులకు తరగతికి తగిన సామర్థ్యాలను అందిస్తామని తలిదండ్రులకు హామీ ఇచ్చారు. పాఠశాలలో చేరిన విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాం మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోతు సోమాని,వీరమల్ల సైదులు,గోసుల వెంకన్న,తోట రాంబాబు పాల్గొన్నారు.





# మన ఊరు మన బడి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీస్తూ ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు కరువు పనికి వెళ్తున్న తల్లిదండ్రులను మీ పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలలో న్యాయమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము అందించే అన్ని వసతులను తల్లిదండ్రులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, వెంకటరామిరెడ్డి రెడ్డి, హేమలత, సుధారాణి, వెంకటేష్, భాను ప్రకాష్, సాయి శశాంక్,విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీడీపీఓ కిరణ్మయి, మెడికల్ ఆఫీసర్ ఆశ్రిత హాజరయ్యారు. ఈ సందర్బంగా గర్భిణీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజులత పద్మ పోషణ్ అభియాన్ విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్లు రఫీయా,సరిత రహిమ,నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రైవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**మన ఊరు మన బడి**

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం అనంతారం గ్రామంలో మన ఊరు మన బడి ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలు ముద్దు మన పిల్లలు మన ఊరిలోనే చదువుకొని ప్రయోజకులు కావాలని తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీస్తూ ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పరిసరాల గురించి తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు వేణు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జహేదా, అంగన్వాడీ టీచర్లు రేణుక, స్వప్న, ఆయా నాంచారమ్మ ,ఆశా కార్యకర్తలు సజ్జా, సరిత ,మహిళా సంఘ సభ్యులు పాఠశాల స్వీపర్ రమేష్, ఎండీఎం వర్కర్ ప్రమీల ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామం అంగన్వాడీ పాఠశాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీమ్ మాట్లాడుతూ గర్భిణీ తల్లులకు సంపూర్ణ ఆహారం ప్రోటీన్ విటమిన్ ఏబిసిడిఈకే కలిగిన అన్ని పోషకాలు ఉన్న ఆహారపదార్థాల గురించి వివరిస్తూ బిడ్డ పెరుగుదల,బరువు,ఎత్తు విషయం లో తల్లులు తగు శ్రద్ధ వహించాలని,సరైన పోషకాలు అందేలా చూడాలని,బాలామృతం ప్రతి రోజు 100గ్రామ్ చొప్పున లడ్డు రూపంలో చెసి పెట్టాలని పెట్టాలని బిడ్డకు మొదటి 1000రోజులు చాలా ప్రాముఖ్యత గురించి తెలియజేశారు వ్యక్తి గత పరిశుభ్రత,తోపాటు అండ్ వాష్ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ. ప్రియాంక సి హెచ్ ఓ ఏ వెంకటేష్ పి హెచ్ ఎన్ కుమారి, ఏఎన్ ఎం అంగన్వాడీ టీచర్, సునీత, హెల్పేర్ శ్రీలత ఆశ రేణుక గర్భిణీలు బాలింతలుతల్లులు పాల్గొన్నారు




# సైదాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య

**యాదగిరిగుట్ట రూరల్ క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎంసి చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోసం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు నిరంతరం రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరను అందిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి , డైరెక్టర్ ఏలేందర్ రెడ్డి, కాడే మహేందర్, శిఖ ఉపేందర్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే బిఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

**రాజాపేట, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో లో బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ కోసం నేడు రాజాపేట చెలిమెడి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. కావున మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున సమావేశానికి హాజరై విజయవంతం చేయగలరని మనవి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సందిలా భాస్కర్ గౌడ్, అంకతి సుదర్శన్, బెడద వీరేశం,ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కర్ణాకర్ రెడ్డి, గంధ మల్ల సురేష్, అంకతి నరసయ్య, పాల్గొన్నారు



# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్):** విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన కొల్లూరి పవన్ ప్లంబర్గా పనిచేస్తున్నాడు. పవన్ రోజువారి విధిగా మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నూతన ఇంటిలో ప్లంబర్ పనికి వెళ్లగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన చుట్టుపక్కల వారు పవన్ ను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు ,అప్పటికే కొల్లూరి పవన్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్ తెలిపారు.

## వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..!



**పెద్దపల్లి జిల్లాక్రైమ్. మిర్రర్.న్యూస్ ఏప్రిల్ 17:** కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె, పెంచికల్ పేట్, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో పీ. ఏ. సీ. ఎస్ ఆధ్వర్యంలో గురువారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పీ. ఏ. సీ. ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో వరి దాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని కోరారు. తక్కువ ధరకు దళారులకు దాన్యం అమ్ముకుని నష్టపోవద్దని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# అల్మాస్గూడలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్‌గూడ లోని బలహీన వర్గాల కాలనీలో గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ– భాగంగా నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు నిజంగా లబ్ధిదారుల వరకూ చేరుతున్నాయా లేదా అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆదర్శ సమానత అనే భావనతో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, నావేర్ మల్లా రెడ్డి, పెద్దబావి సుధర్శన్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్, నాగేందర్ గౌడ్, అరుణజ్యోతి, సురేష్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూములకు భూ భారతి భరోసా చట్టం -కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ(క్రైమ్ మిర్రర్): రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు.. రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.. ధరణి పోర్టల్ లో పరిష్కారం లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చుని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ పరిష్కరించలేక పోతే చలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూ భారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ, భూ భారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు తప్పకుండా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.




రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చుని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరి రావు, డిప్యూటీ తాసిల్దార్ అర్షద్, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు..

## భూపాలపల్లి. జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి: మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలోని హనుమాన్. దేవాలయ అర్చకులు కాగితపు లింగమూర్తి గత కొద్ది రోజుల క్రితం గుండెపోటు మరణించినారు,వారి కాలమరణానికి సంతాపం. ప్రకటిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం సభ్యుల సహాయంతో. 11116 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాష్ట్ర. క్రమశిక్షణ సంగం కార్యదర్శి కర్నె సాంబయ్య, జిల్లా అధ్యక్షులు సిరసన గండ్ల వెంకట రమణాచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు. హరిరఘుశర్మ, వంగళ సత్య నారాయణ చార్యులు, నర్సింగోజు. సత్య నారాయణ. గారు. కుటుంబ సభ్యులు, కుమారులు. కాగతపు నవీన్, కాగితపు వెంకన్న పాల్గొన్నారు.



## పుట్టపాకలో విస్తృతంగా బడిబాట కార్యక్రమం



సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని పుట్టపాక గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నేడు ఉదయం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామ వీధుల్లో విద్యార్థులు మానవ హారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్లకార్డులు, ఫ్లెక్సీలతో బడిబాట సందేశాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. విద్యార్థులు గ్రామ కూడళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామస్థులు ఉపాధ్యా యులను, విద్యార్థులను అభినందిస్తూ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ ఎన్..సి.యల్లయ్య, స్థానిక హైస్కూల్ హెచ్ ఎమ్ హనుమంతు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విమల, హేమలత, పద్మావతి, అంతటి శ్రీనివాసులు, సునీత తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ణి మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ఎస్వి నాయకులు రామచెర్ల నర్సింగ్

క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ,రాష్ట్ర ఏర్పాటు లో తనదైన ముద్ర వేసిన ఉద్యమ నాయకుడు, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ దాసోజి శ్రవణ్ ని అసెంబ్లీ శాసనమండలి హాల్లో బి ఆర్ ఎస్ వి మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ రామచెర్ల నర్సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు ఖాన్ హామీలు ఇచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురిచేస్తుందని తెలిపారు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

## కేజీబీవీ ఉపాధ్యాయురాలు కళ్యాణిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డిఈఓ

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: నాగర్ కర్నూల్ జిల్లా నాగనూల్ కేజీబీవీలో పనిచేసే ఇంగ్లీష్ టీచర్ ఆర్.కళ్యాణిని విధుల నుండి తొలగిస్తూ గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగనూలులో ఇంగ్లీష్ టీచర్ వేధింపులు భరించలేక కేజీబీవీ లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసింది. దీనిపై విద్యార్థినులు ఆందోళనలు చేపట్టిన ఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వుల ఆమోదం ప్రకారం ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి తొలగిస్తూ, ఉపాధ్యాయురాలిపై విద్యార్థినిలు చేసిన ఆరోపణలను జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు గురువారం సాయంత్రం డీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణిని కేజీబీవీ విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు డిఈఓ రమేష్ కుమార్ తెలిపారు.



# దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్నవా మోడీ?

- అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ, ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని, ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు. అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని - సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు. - నేషనల్ హెరాల్డ్, నవజీవన్,




క్వామి ఆవాజ్ నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈర్ష్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా, ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.

# ఈడీకి వ్యతిరేకంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన

- నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జిషీట్‌లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు "ఈడీ డౌన్ డౌన్", "మోడీ డౌన్




డౌన్", "అమిత్ షా డౌన్ డౌన్" నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న వరంగల్ లో బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కార్యకర్తలకు పిలుపునిచ్చిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** భారత రాష్ట్ర సమితి 25వ సంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న"రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని ఆయన నివాసం వద్ద సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి




ఒక్కరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# పలివెలలో నేడు స్వాతంత్ర సమరయోధుల స్తుపావిష్కరణ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ (ఏప్రిల్ 17) :** మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామములో స్వాతంత్ర సమరయోధులు కొండవీటి బచ్చిరెడ్డి, కొండవీటి జగన్ మోహన్ రెడ్డి,( జగాల్ రెడ్డి) ల విగ్రహావిష్కరణ శుక్రవారం జరుగనుంది.. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాములు తోపాటు పలువురు స్తుపావిష్కరణలో పాల్గొనడం జరుగుతున్నారు.






**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు వ్యతిరేకంగా చార్జిషీట్ ను నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ.డి కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఛార్జ్ షీట్ కు నిరసనగ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ



# జవహర్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ లో మౌనిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న సహకారంతో రూ.15 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఏఈ రాధాకృష్ణ, స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు రోడ్డు వేసినందుకు కార్పొరేటర్ కి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రాము ముదిరాజ్, ఎస్ఆర్ఎంటి వెంకటేష్, శ్రీనివాస్, జితేందర్, కీర్తి, ఉమారాణి, చిట్టీ, జయమ్మ, ఉమాడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈడీకి వ్యతిరేకంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన

**నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జ్‌షీట్‌లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు "ఈడీ డౌన్ డౌన్", "మోడీ డౌన్ డౌన్", "అమిత్ షా డౌన్ డౌన్" నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి పోర్టల్ దేశానికి రోల్డ్ మోడల్ గా నిలుస్తుంది

**రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ కార్పొరేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



**నారాయణపేట ,ప్రతినిధి ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్):** దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భుభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు,భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. మొదటి విడత 6 వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్ పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, మనస్సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. మొదటగా 4 మండలాలను ఫైలెట్ గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు ఫైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులే రైతుల వద్దకు వస్తారన్నారు. భవిషత్తు లో ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాము అమలు చేస్తున్న కొత్త భూభారతి చట్టాన్ని ప్రతిపక్షం లో ఉన్న వాళ్లు కూడా వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఏదైనా మంచి పని చేస్తే మంచి చేసిందని చెప్పకపోయినా పర్వాలేదు కానీ.. మంచిని చెడుగా చెప్పి ప్రచారం చేస్తే మాత్రం ప్రతిపక్షానికి వచ్చే ఎన్నికలలో రెండు అంకెల సీట్లు కూడా రావని, పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల మాదిరిగా శాసన సభ ఎన్నికలలో రిపీట్ అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం ఉర్ చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14 న ప్రారంభించిందని, అందులో భాగంగా నారాయణ పేట జిల్లాలోని మద్దూరు మండలాన్ని పైలెట్ మండలము గా ఎంపిక చేసిందని తెలిపారు. భూ పరిపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ ను జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని చెప్పారు. సమస్యల తక్షణ పరిష్కారంలో భాగంగా తీసుకొచ్చిన ఈ సంస్కరణలు అమలు చేసేందుకు నారాయణపేట జిల్లాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీ, రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ, జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ %×ూూ%,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



